

చిన్నబజారు సెంటర్‌లో హంస వాహనంపై..


శివప్రియ హోటల్ సెంటర్లో చాక్లెట్లతో గణనాథుడు


రాణా ప్రతాప్ సెంటర్‌లో..


గుప్తా పార్క్ సెంటర్‌లో కరెన్సీ మాల


సీఎంఆర్ షాపింగ్ మాల్ వద్ద రుద్రాక్షలతో..


సారాయి అంగడి సెంటర్‌లో..


బాలాజీ నగర్ వైఎస్సార్ సెంటర్‌లో..

ఊరూవాడా గణపయ్య సంబరం

- భక్తిశ్రద్ధలతో వినాయకచవితి
- వివిధ రూపాల్లో కొలువుదీరి..





నెల్లూరు(బృందావనం): వినాయకచవితి పండగను ప్రజలు బుధవారం భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. నెల్లూరులో విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమితి, వివిధ మిత్రమండళ్లు, యువత ఆధ్వర్యంలో భారీ మండపాల్లో తాత్కాలికంగా ప్రతిష్ఠించిన గణపతిని ప్రజలు దర్శించుకున్నారు. ఆనందోత్సాహాలతో ఉట్టి కొడుతూ సంబరాలు చేసుకున్నారు. బాలాజీనగర్, ట్రంకురోడ్డు శివాజీ సెంటర్, పెద్దబజారు, చిన్నబజారు, రాణాప్రతాప్ సెంటర్, కాపువీధి, వేదాయపాళెం, చిన్నబజారు, శెట్టిగుంటరోడ్డు తదితర ప్రాంతాల్లో గణనాథులను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. నిర్వాహకులు దాతల సహకారంతో తీర్థ, ప్రసాదాలు అందజేశారు. నెల్లూరు స్వర్ణాల చెరువు గణేష్ ఘాట్, పెన్నా బ్యారేజీల వద్ద తొలిరోజు నిమజ్జన వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి.


– ఫొటోలు : సాక్షి ఫొటోగ్రాఫర్, నెల్లూరు


గణేష్ ఘాట్ వద్ద నిమజ్జనానికి వచ్చిన భక్తులు


బట్వాడిపాళెం సెంటర్‌లో..


పీటీజీ అపార్ట్‌మెంట్‌లో గాజులతో అలంకరణ


బాలాజీ నగర్ సెంటర్‌లో..


నిప్పో ఫ్యాక్టరీ సెంటర్‌లో..


బీవీనగర్‌లో..


వేదాయపాళెంలో..


మాగుంట లేఅవుట్‌లో..


బాలాజీ నగర్‌లో గణపయ్యను దర్శించుకున్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, నేతలు


కిమ్స్ హాస్పిటల్ వద్ద..

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు



బ్రాయిలర్ : రూ.114
లేయర్ : రూ.118
బ్రాయిలర్ చికెన్ : రూ.210
స్కిన్‌లెస్ చికెన్ : రూ.230
లేయర్ చికెన్ : రూ.200

నిమ్మ ధరలు (కిలో)



పెద్దవి : రూ.30
సన్నవి : రూ.20
పండ్లు : రూ.10

రహదారులు రక్తసిక్తం

జిల్లాలో రహదారులు రక్తసిక్తమయ్యాయి. వివిధ మండలాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో పలువురు మృతిచెందారు. కొందరు గాయపడ్డారు.

ఒక్కసారిగా రావడంతో..


విష్ణువర్ధన్‌రెడ్డి (ఫైల్)

వింజమూరు(ఉదయగిరి): మండలంలోని నందిగుంట సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందాడు. స్థానికులు, పోలీసుల కథనం మేరకు.. నందిగుంట గ్రామానికి చెందిన చిలకల విష్ణువర్ధన్‌రెడ్డి (22), చిలకల రాజశేఖర్‌రెడ్డి, ఆఫిజ్ బైక్‌పై వింజమూరు నుంచి స్వగ్రామానికి వెళ్తున్నారు. జాగీరువనం జామాయిల్ తోట వద్దకు రాగానే పక్కనే గుడారంలో నివాసముంటున్న భార్యాభర్తలు అకస్మాత్తుగా రోడ్డుపైకి రావడంతో వారిని బైక్ ఢీకొట్టింది. ఈ ఘటనలో విష్ణువర్ధన్‌రెడ్డి అక్కడికక్కడే మృతిచెందాడు. ఇతను ఇంజినీరింగ్ ఫైనలియర్ చదువుతున్నాడు. మరొకరికి తీవ్ర గాయాలు కాగా నెల్లూరు సుభద్ర వైద్యశాలకు తరలించారు. మహిళ కాలు విరిగింది. ఆమె స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతోంది. ఎస్సై వీరప్రతాప్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జాతీయ రహదారిపై..


ఘటనా స్థలంలో బైక్, మృతదేహం

ఆత్మకూరు: లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే ఓ యువకుడు మృతిచెందాడు. రోడ్డుపై నిలబడి ఉన్న మరో వ్యక్తిని అదే లారీ ఢీకొట్టగా తీవ్రంగా గాయపడిన ఘటన గురువారం రాత్రి ఆత్మకూరు మండలం వాశిలి – కొండూరు గ్రామాల మధ్య హైవేపై జరిగింది. ఎస్సై ఎస్‌కే జిలానీ కథనం మేరకు.. సంగం మండలం కోలగట్ల గ్రామానికి చెందిన చక్రధర్ (22) బైక్‌పై గ్రామానికి వస్తున్నాడు. అదే సమయంలో కొండమీదకొండూరులోకి వెళ్లే అడ్డరోడ్డు వద్ద కామయ్య అనే వ్యక్తి నిలబడి ఉన్నాడు. సంగం వైపు వెళ్తున్న గుర్తుతెలియని లారీ వేగంగా వస్తూ తొలుత చక్రధర్‌ను ఢీకొట్టింది. తర్వాత రోడ్డుపై నిలబడి ఉన్న కామయ్యను ఢీకొనడంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. చక్రధర్ చనిపోయాడు. లారీ ఆగకుండా వెళ్లిపోయింది. సమాచారం తెలుసుకున్న ఎస్సై ఎస్‌కే జిలానీ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని కామయ్యను ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

పనికెళ్తుండగా..


ఘటనా స్థలంలో వాహనాలు

వింజమూరు(ఉదయగిరి): పట్టణంలోని బుక్కాపురం సమీపంలో కాశీనాయన ఆశ్రమం వద్ద పాల ట్యాంకర్ ఢీకొని ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు.. దుత్తలూరు మండలం తురకపల్లికి చెందిన దేవండ్ల పవన్ కళ్యాణ్ (24) చంద్రపడియ వద్ద ఉన్న కెమికల్ ఫ్యాక్టరీలో విధులు నిర్వహించేందుకు బైక్‌పై బయలుదేరాడు. ఈ క్రమంలో ఎదురుగా వస్తున్న పాల ట్యాంకర్ బైక్‌ను ఢీకొనడంతో అతడికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వింజమూరు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదుచేసి దార్యప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆత్మకూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

బిల్ కలెక్టర్ మృతి

కావలి(జలదంకి): కావలి మండలం మద్దూరుపాడు సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని మున్సిపాలిటీలో బిల్ కలెక్టర్‌గా పనిచేస్తున్న షేక్ రసూల్ (53) మృతిచెందాడు. కావలి రూరల్ పోలీసుల కథనం మేరకు.. కావలి జెండావీధికి చెందిన షేక్ రసూల్ మున్సిపాలిటీలో బిల్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఇతడికి భార్య ముజీబా, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. భార్యాభర్తల మధ్య విభేదాలున్నాయి. ఈ నేపథ్యంలో కొంతకాలంగా కుమారుల వద్ద రసూల్, కుమార్తె వద్ద ముజీబా ఉంటున్నారు. బుధవారం మద్దూరుపాడు సమీపంలోని ఆర్‌కే ధాబా దగ్గర ఉన్న ఫ్లై ఓవర్‌పై రసూల్ నడుచుకుంటూ వెళ్తుండగా ఒంగోలు నుంచి నెల్లూరు వైపు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం ఢీకొంది. దీంతో రసూల్ అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. రూరల్ ఎస్సై బాజీబాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని..

వెంకటాచలం: గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడు మృతిచెందిన ఘటన బుధవారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం మేరకు.. తిక్కవరప్పాడు పంచాయతీ మంగళంపాడు గిరిజనకాలనీకి చెందిన చెలంచర్ల ప్రసాద్ (27) మోటార్‌బైక్‌పై గొలగమూడికి వెళ్తున్నాడు. తిక్కవరప్పాడు – గొలగమూడి గ్రామాల మధ్య వెనుక నుంచి గుర్తుతెలియని వాహనం బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ప్రసాద్‌ను చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించగా, అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మూడు కార్లకు నిప్పు


కాలిపోయిన కారు

కందుకూరు: ఇంటి బయట పార్క్ చేసిన మూడు కార్లకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టిన ఘటన గురువారం ఉదయం పట్టణంలోని సాలిపాళెంలో వెలుగు చూసింది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు.. తూర్పుసాలిపాళేనికి చెందిన నరేష్ అనే యువకుడు ఎలక్ట్రీషియన్ పని చేస్తుంటాడు. బుధవారం విధుల అనంతరం సొంత కారును బయట పార్క్ చేసి ఇంట్లో నిద్రపోయాడు. గుర్తుతెలియని వ్యక్తులు గురువారం వేకువజామున వాహనానికి నిప్పు అంటించారు. అలికిడికి నిద్ర లేచిన నరేష్ బయటకు వచ్చి నీళ్లు చల్లి మంటలు ఆర్పేశాడు. అప్పటికే కారు సగభాగం కాలిపోయింది. అదే సందర్భంలో నరేష్ ఇంటి పక్కనే పార్కు చేసిన మరో రెండు కార్లకు కూడా నిప్పు అంటుకుని స్వల్పంగా కాలిపోయాయి. దీనిపై ఫిర్యాదు అందుకున్న పట్టణ ఎస్సై శివనాగరాజు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్వస్థలానికి వస్తుండగా..


నాగేంద్ర మృతదేహం


కల్వర్టులో సుబ్బారాయుడు మృతదేహం

- డివైడర్‌ను ఢీకొట్టిన కారు
- తండ్రీకుమారుల మృతి
- మరో ముగ్గురికి తీవ్రగాయాలు

పూతలపట్టు(యాదమరి): రోడ్డు ప్రమాదంలో తండ్రీకుమారులు మృతి చెందిన ఘటన పూతలపట్టులో చోటుచేసుకుంది. సీఐ కృష్ణమోహన్ కథనం మేరకు.. నెల్లూరుకు చెందిన సుబ్బారాయుడు (60) కుటుంబం చాలా సంవత్సరాల క్రితమే వ్యాపారరీత్యా బెంగళూరులో స్థిరపడింది. ఆయన తన కుమారుడు నాగేంద్ర (30)కు వివాహం చేయాలని సంబంధాలు చూసే ప్రయత్నం మొదలు పెట్టారు. ఈ నేపథ్యంలో తమ స్వస్థలానికి సుబ్బరాయుడితోపాటు ఆయన భార్య మంగమ్మ, నాగేంద్ర, కుమార్తె సుభాషిణి, మనవడు లక్కీతో కలిసి గురువారం ఉదయం బెంగళూరు నుంచి కారులో బయలుదేరారు. నాగేంద్ర కారు నడుపుతున్నాడు. అతను నిద్రమత్తులోకి జారుకోవడవంతో బెంగళూరు – తిరుపతి హైవేలోని పూతలపట్టు మండలం గోపాలపురం సమీపంలో ఉన్న ఓ ప్రైవేట్ పాల డెయిరీ వద్ద కల్వర్టును ఢీకొట్టింది. దీంతో నాగేంద్ర కారులోనే మృతిచెందాడు. పక్కసీటులో ఉన్న సుబ్బారాయుడు కల్వర్టు కింద పడి మరణించాడు. వెనుక కూర్చొన్న మంగమ్మ, సుభాషిణి, లక్కీకి తీవ్రగాయాలయ్యాయి. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను బయటకు తీసి 108 అంబులెన్స్‌లో పి.కొత్తకోట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాధిత కుటుంబానికి సమాచారం ఇవ్వడంతో వారు అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం వేలూరు సీఎంసీ ఆస్పత్రికి తీసుకెళ్లారు. సుభాషిణి ఆస్పత్రిలో తన తండ్రి, తమ్ముడికి ఏమైంది.. వారెక్కడ అని రోదిస్తూ అడగడం పలువురిని కంటతడి పెట్టించింది. మృతులను పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామని సీఐ తెలిపారు.